TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU





ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 39 మంగళవారం 22 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5www.telanganamuchatlu.in

## దేశ భద్రత, ప్రజల రక్షణలో

# పోలీసుల పాత్ర ఎనలేనిది

- ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం

హైదరాబాద్, (అక్టోబర్ 21) :శాంతి భద్రతలు,నిఘావిషయంలో తెలంగాణ పోలీసుల పాత్రకీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుం టుందని



చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. అమరులైన పోలీస్ అధికారులందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళు లర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం

2 లో

## సరిహద్దుల వివాదంలో కీలక పురోగతి

# భారత్-చైనా మధ్య ఒప్పందం




న్యూఢిల్లీ (అక్టోబర్ 21) : భారత్, చైనా మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న ప్రతిష్ఠంభన, దీనిపై ఇరుదేశాల మధ్య జరుగుతున్న చర్చల్లో కీలక పురోగతి కనిపించింది. దీనిపై ఇరుదేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. వాస్తవాధీన రేఖ వెంబడి పెట్రోలింగ్‌ను పునరుద్ధరించాలని ఇండియా-చైనా నిర్ణయించినట్టు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి తెలిపారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత కొన్ని వారాలుగా దౌత్య, సైనిక స్థాయిలో భారతదేశం-చైనా మధ్య చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఫలితంగా ఎల్ఓసీ వెంబడి పెట్రోలింగ్ ఏర్పాట్లపై ఒక అవగాహన కుదిరిందని తెలిపారు. బలగాల ఉపసంహరణ, పరిస్థితిని చక్కదిద్దేందుకు పెట్రోలింగ్‌ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. రష్యాలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు ప్రధాన మంత్రి మోదీ వెళున్న నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసు కోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, చైనా ప్రధాని జిన్‌పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు సమావేశమవుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తూర్పు లడఖ్ సరిహద్దుల్లో 2020లో చైనా, భారత్ బలగాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అప్పటి ఘర్షణలో 20 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోగా, చైనా వైపు నుంచి కూడా పలువురు

2 లో

## గ్రూప్-1 పరీక్షల్లో

# జోక్యం చేసుకోలేం

- మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ

న్యూఢిల్లీ, (అక్టోబర్ 21) : తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీచేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు



సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా

2 లో

# రేవంత్ ప్రభుత్వంపై ఎంపీ రఘునందన్ రావు ధ్వజం



హైదరాబాద్ (అక్టోబర్ 21) : సికింద్రాబాద్ మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై రేవంత్ ప్రభుత్వంపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో మందిరాలపై జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర డీజీపీకి విజ్ఞప్తి చేశామని అన్నారు. ప్రభుత్వం హిందువులమనోభావాలు దెబ్బతీస్తుందని ధ్వజమెత్తారు. పర్సనాలిటీ డెవలప్మెంట్ పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ట్రైనింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. ఇవాళ(సోమవారం) డీజీపీ జితేందర్‌ను ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడుతూ.... డీజీపీకి ఆలయాలపై దాడుల విషయం తెలిసిన ఆయన ఎందుకు మౌనంగా

2 లో



## రైతుబంధు

# ఎగిరిపోయింది

- రాబందుల రెక్కల చప్పుడు మిగిలింది
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, (అక్టోబర్ 21) : అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన నినాదం గుర్తుందా అంటూ ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు రాదని తామన్నామని,

2 లో

## హిందూ దేవాలయాలపై

# దాడులు దుర్మార్గం

- ♦ నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం
- ♦ గవర్నర్‌ను కలిసి విన్నవించిన బిజెపి బృందం

హైదరాబాద్, (అక్టోబర్ 21) : హిందూ దేవాలయాల మీద కొంతమంది దాడి చేస్తున్నారని.. దీనిపై ప్రభుత్వం నిమ్మకునీరెతినట్లు వ్యవహరిస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు ఉపేక్షించడం సరికాదన్నారు. సోమవారం ఉదయం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. ముత్యాలమ్మ గుడిపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం నేతలు



రాజ్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. ముత్యాలమ్మ గుడి

2 లో

# మోదీ వారసుడు జగన్

## షర్మిల సంచలన వ్యాఖ్యలు

విజయవాడ (అక్టోబర్ 21) : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీనీ వ్యతిరేకిస్తే.. అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిలసంచలన వ్యాఖ్యలుచేశారు. సోమవారం విజయవాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ అధినేత జగన్‌పై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని మోదీ వారసుడు జగన్ తిరిగారని ఆరోపించారు.అలాంటి వాళ్లకు వైఎస్సార్



ఆశయాలు గుర్తుకు ఉంటాయని అనుకోవడం, ఆశయాలకు వారసులు అవుతార నడం పొరపాటేనని విమర్శించారు. వైఎస్సార్ మానస పుత్రిక ఫీజు

2 లో



# జమిలి ఎన్నికలు కాదు.. మహిళలకు రక్షణ కల్పించాలి

భద్రాద్రి కొత్తగూడెం(అక్టోబర్ 21) : దేశంలో మహిళలకు రక్షణ కరువు అయిందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ అన్నారు. కొత్తగూడెంలో ఐద్వా రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ సభలో ఇవాళ(సోమవారం) సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ పాల్గొన్నారు. రైతు

2 లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## శ్రమ వెలిగించిన అక్షరం

తెలుగు సాహిత్యంలో చెరగని మహోన్నత చరిత్ర శారద. సరిగ్గా వంద సంవత్సరాల క్రితం తెలీని తేదీన తమిళ నాడులోని పుదుకోట్టైలో పుట్టిన ఎస్. నటరాజన్ 88 ఏళ్ళ క్రితం 1937లో ఒక చలికాలం ఉదయం కడుపు చేత పట్టుకుని తెనాలిలో కాలుమోపాడు. అప్పటికే ఆంధ్రా ప్యారిస్‌గా ప్రసిద్ధి చెందిన తెనాలి శారదకి కూడా హెూటల్ పనివాడిగా ఓ దారి చూపింది. ఆసక్తితో తెలుగు నేర్చు కున్నాడు. అనురక్తితో అభ్యుదయ సాహిత్యం చదువు కున్నాడు. అలా ఎందరో మిత్రుల్ని అక్కున చేర్చుకు న్నాడు. స్వశక్తితో కలం పట్టి సగటు మనిషి పక్షం చేరాడు. ప్రజాపక్ష రచయితగా వందకి పైబడి కథలు, పదుల సంఖ్యలో నవలలు రాశాడు శారద అనబడే ఎస్. నటరాజన్. తమిళనాడు ప్రభావంతో తెనాలిలో అప్పుడప్పుడే వెలుస్తున్న కాఫీ హెూటెళ్ళలో పనివాడిగా మొదలుపెట్టి అనేక అవతారాలు ఎత్తాడు. సర్వర్‌గా, వంట పనివాడిగా ప్రారంభించి ప్రెస్ వర్కర్‌గా పత్రికలు, పుస్తకాలు అమ్మడంబీ గారెల దుకాణంబీ మజ్జిగ వ్యాపారం వరకూ ఎన్నో పనులు చేసాడు. అంతేనా, 'ప్రజావాణి' పత్రిక నుంచి 'చంద్రిక' పత్రిక స్థాపన దాకా పాత్రికేయుడిగా సాహితీ ద్రష్టగా రూపొందాడు. అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతుల జీవిత ఆదర్శాలతో ఏకంగా సినిమాలు తీయాలని తపించాడు. మొట్ట మొదటి హెూటల్ వర్కర్ల సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరయ్యాడు. కాంగ్రెస్‌తో మొదలై సోషలిస్టు, రాడికల్ హ్యూమనిస్టు ధోరణులను కూడా ప్రత్యక్షంగా చూసి స్వతంత్ర ఆలోచనా పరుడిగా కమ్యూనిజాన్ని ఎంచుకున్నాడు. తెలుగులో శ్రమజీవి వైపు నిల్చే రచనా వ్యాసంగాన్ని సృష్టించిన విశిష్టమైన దార్శనికుడిగా ఎదిగాడు. రోజుకి పద్దెనిమిది గంటలు వంచిన నడుము ఎత్తకుండా పనిచేస్తూ శక్తిని హెూటల్ పనికే ధారపోసిన ఆ భావుకుడు, పుట్టిన తర్వాత సరైన తిండీ, గుడ్డా ఎరగనని రాసుకున్నాడు. స్వతంత్రం వచ్చాక ఇలాగ ఉండదని ఆశించానని వాపోయాడు. కాఫీలు, బీడీలతోనే బతికిన శారద చిట్టచివరి వరకూ తన శక్తినీ, రక్తాన్నీ తెలుగు సాహిత్యం కోసమే ధారపోశాడు. ఇంతా చేసి అతడు బతికింది ముప్పై సంవ త్సరాలు మాత్రమే. అందులోనూ అతడి రచనలు చేసిన కాలం మొత్తం ఏడేళ్ళే. అంత చిన్న వయసులో ఒకవైపు నిత్యం బతకడానికి పోరాటం చేస్తూనే మరోవైపు తెలుగు భాషా సాహిత్య సారస్వ తాల్ని శ్రామిక వర్గ దృక్ప థంతో నిరంతరం సుసం పన్నం చేసిన రచయిత మరొకరు లేరు. అప్పటికే పాత్రికేయుడిగా తండ్రి వారసత్వం, తమిళ నాట వెలువడిన ఆంగ్ల అనువాద ప్రగతిశీల సాహిత్య ప్రభావం శారద మీద ఉంది. జీవితం నేర్పిన అసంఖ్యాక చేదు అనుభవాలు ఉన్నాయి. అదీకాక చలం, కుటుంబరావు తదితర అభ్యుదయ రచయితల పుస్తకాలనీ చదివాడు. ఆ స్ఫూర్తితోనే 'ప్రపంచానికి జబ్బు చేసింది' అనే తొలి రచనతో ప్రజాశక్తిలో కలాన్ని ఝుళిపించి తనదైన గొంతుకతో నినదించిన శారద తన శరీరాన్ని తొలిచేస్తున్న మూర్ఛ జబ్బుకి బలై పోయాడు. అభ్యుదయ రచయితల సంఘంలో "రచనకు తగిన పారితోషికం పొందడం రచయిత హక్కు" అంటూ బహుశా మొట్టమొదటిసారిగా తీర్మానం పెట్టిన శారద అవే ఆర్థిక బాధలతో అస్తవ్యస్త సమాజంలో అసహాయంగా అశువులు బాసాడు. "పత్రికలవారు కథలు రాస్తే ఇచ్చే డబ్బులు నా మూర్ఛ రోగాన్ని నయం చేసుకోడానికన్నా సరిపోతాయేమోనని సంతోషించాను. అదీ వట్టిదై పోయింది. ఈ పద్ధతిలో నేను స్వతంత్ర భారత పౌరుణ్ణని భావించ లేకపోవడంలో నా తప్పేమీ లేదనుకుంటాను" అంటూ, సరిగ్గా 75ఏళ్ళ క్రితం 1949 ఫిబ్రవరిలో 'తెలుగు స్వతంత్ర' పత్రికలో 'నాదైన సమస్యలు' పేరిట శారద రాసుకున్న చివరి వాక్యాలివి. అసలా వ్యాసమే "నాకు అనిపిస్తుంది అప్పుడప్పుడు. ఈ చాకిరీ చేస్తూ ఇట్లా ఆలోచనలు చేస్తే తొరగా చచ్చిపోతానని," అంటూ ప్రారంభిస్తాడు. చని పోయే నాటికి నిండు గర్భవతియైన భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్న శారదకి మరణించిన తర్వాత కూడా తెలుగు సాహిత్యం, పాలకులు ఏమేరకు సముచిత స్థానం ఇచ్చారనేది ప్రశ్నార్థకమే. వాస్తవ జీవన సమరం కావిస్తూ, దుర్భర దారిద్ర్యంతో సంఘర్షించాడు కనుకనే సమసమాజం కోసం స్వప్నించిన నిబద్ధత కలిగిన విప్లవ స్వాప్నికుడు కాగలిగాడు శారద. అందుకే వ్యవస్థలోని ఆధిపత్య రూపా లన్నింటినీ రచనలుగా మల్చి మానవ సంబంధాల్లోని అసమానతల్ని అక్షరీకరిం చాడు. దైనందిన జీవితంలోని ఒడిదుడుకుల్ని, సామాన్యులకి ఎదురయ్యే సమస్యలను నిజాయితీగా చర్చించాడు. ఒకనాటి తెలుగు సాహిత్య సాంస్కృతిక రాజ కీయార్థిక సమాజానికి ప్రతిబింబంగా నిలిచే ఎన్నో రచనలు చేసాడు. ప్రస్తుతం శారద సంతానం పెద్ద వాళ్ళయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఆ మధ్య కొందరు ఔత్సాహికులు పూనుకుని శారద రచనలు ప్రచురించారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో శారద రచనలు విద్యార్థులకి పాఠ్యాంశంగా కూడా పెట్టారు. అయితే, తెలుగు భాషపై మక్కువతో తెలుగు సాహిత్యం మీద మమకారంతో తమిళ నాట పుట్టి మూడు పదుల వయసులోనే జీవన యవనిక నుంచి నిష్క్రమించిన ఒక యువ ఆలోచనాపరుడు, తత్వవేత్త, మేధావి, పాత్రికేయుడు, కథకుడు, రచయిత, వ్యాసకర్త, అన్నింటికీమించి తెలుగు భాషను గుండెల్లో పెట్టుకుని ప్రేమించిన నిష్కళంక శ్రమజీవిగానే శారదని గుర్తించడం సబబు. అంతకంటే ముఖ్యంగా, తెలుగు ప్రాంతంలో క్రియాశీల ఆరంభ సామ్యవాదుల్లో ఒకడిగా, కమ్యూనిస్టు కార్యకర్తగా జీవితాన్ని మల్చుకునే క్రమంలో ఆచరణలోనే అక్షర కక్ష్యల్ని ఛేధించిన అరుదైన యోధుడిగా శారదని స్మరించుకోడమే సముచితం.

## దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది

అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవ ద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. ఈరోజు పునాది వేస్తున్నామన్నారు. వచ్చే అకాడమీ నుంచి విద్యా సంస్థ ప్రారంభిస్తామని చెప్పారు. నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహారించాలని స్పష్టం చేశారు. 'పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తాను' అని తెలిపారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు ఇస్తామని.. అలాగే శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇంతే కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యారని.. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిందని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీపడడం లేదని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు.. వాటికి కావాల్సిన సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్టం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

## మోదీ వారసుడు జగన్.. షర్మిల సంచలన వ్యాఖ్యలు

రీయింబర్స్‌మెంట్ పథకం అని గుర్తుచేశారు. నాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్సార్ అద్భుతంగా అమలు చేస్తే.. సొంత కొడుకైన జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో పథకాన్ని నీరు గార్చారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు అని షర్మిల అన్నారు. బకాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. తల్లిదండ్రులను మనోవేదనకుగురిచేశారని చెప్పారు.దోచుకొని దాచుకోవడంమీద ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమం మీద వైసీపీ ప్రభుత్వం పెట్టలేదని విమర్శించారు.నాడు జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగార్చి నిర్వీర్యం చేయాలని చూస్తే.. నేడు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వైఎస్ షర్మిల ఆరోపించారు. వైసీపీ చేసింది మహా పాపమైతే.. కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపమని విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని సీఎం చంద్రబాబును కోరారు. బకాయిలు ఎవరు పెండింగ్‌లో పెట్టినా.. అవి విడుదల చేసే బాధ్యత ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఉందని తెలిపారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని షర్మిల డిమాండ్ చేశారు.

## హిందూదేవాలయాలపై దాడులు దుర్మార్గం

మీద దాడి చేస్తే నిందితుడిని పిచ్చోడని ముద్ర వేసి వదిలేసే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొంతమంది చేస్తున్నారన్నారు. శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు దుర్మార్గంగా లాఠీ ఛార్జ్ చేసి అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రదాడులకు నగరంలో ఎంతో మంది బలయ్యారన్నారు. మళ్లీ అలాంటి దాడులకే దుర్మార్గులు కుట్ర చేస్తున్నారని.. నిందితులను కఠినంగా శిక్షించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సూచించాలని గవర్నర్‌ను కోరామన్నారు. పోలీసులే మఫ్టీలో రెచ్చగొట్టి ర్యాలీలో దాడులు, లాఠీఛార్జ్ జరిగేలా చేశారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. హిందూ దేవాలయాల మీద దాడి జరిగితే సీఎం రేవంత్ ఇంత వరకు ఖండించలేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. హిందూ దేవాలయాల మీద దాడి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిందితుల మీద ప్రభుత్వం కేసు పెట్టకుండా ఏం చేస్తోందని ప్రశ్నించారు. వంద మంది నగరంలో దాడులకు కుట్ర చేసినట్లు తెలుస్తోందని.. రాష్ట్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని నిలదీశారు. 'దేవాలయాల మీద దాడి మా తల్లి మీద దాడిలా భావిస్తాం... తిప్పికొడతాం' అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం బీజేపీ బృందం డీజీపీ ఆఫీసుకు బయలుదేరింది. గవర్నర్ కార్యాలయం నుంచి డీజీపీ ఆఫీస్‌కు ఒకే కారులో ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర రెడ్డి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వెళ్లారు.నేతలున్న కారును ఎంపీ రఘునందన్ రావు స్వయంగా నడిపారు. కాసేపటికే డీజీపీ కార్యాలయానికి చేరుకున్న తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీల బృందం.. డీజీపీ జితేందర్‌ను కలిశారు. ముత్యాలమ్మ గుడి ఇష్యూ, హిందూ సంఘాల లాఠీఛార్జ్ అక్రమ కేసులపై ఫిర్యాదు చేశారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

## రైతుబంధు ఎగిరిపోయింది

ఇప్పుడు అదే అక్షర సత్యం అయిందని విమర్శించారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నవారు, రూ.10 వేలకే ఎగనామం పెట్టారని పేర్కొన్నారు. 'రైతుబంధు కావాలా..? రాబందు కావాలా..? ఎన్నికల ముం దు బీఆర్ఎస్ ఇచ్చిన నినాదం గుర్తుందా..? రైతుబంధు ఎగిరిపోయింది. రాబందుల రెక్కల చప్పుడే మిగిలింది! నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైన ట్టుంది పరిస్థితి..! ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఊదరగొట్టి..ఉన్న పదివేలు ఊడగొట్టారు..! పంట పెట్టుబడి ఎగ్గొట్టడం అంటే..అన్నదాత వెన్ను విరవడమే..! రైతు ద్రోహి కాంగ్రెస్..చరిత్ర నిండా అనేక రుజువులు.. ఇప్పుడు ఇంకొకటి ! రైతు ద్రోహి సీఎం రేవంత్ రెడ్డిని వదిలేదే లేదు' అని కేటీఆర్ తన ఎక్స్ పోస్ట్‌లో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా నిబంధనలంటూ కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ విమర్శించింది. ఆదివారం వివిధ జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలు తెలిపాయి. ఈ మేరకు ఆ పార్టీ ఇవాళ ఎక్స్‌లో చేసిన ఓ పోస్ట్ ను కేటీఆర్ రీపోస్ట్ చేశారు. 'రైతులకు మద్దతుగా జిల్లా, మండల కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు రాస్తారోకోలు, ధర్నాలు చేశారు. రైతులకు ద్రోహం చేసిన రేవంత్, ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేసి.. వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.రేవంత్ సర్కారుహామీలను అమలు చేయకుండా అన్నదాతలను నయవంచనకు గురిచేసింది. ఇప్పటికే రుణమాఫీ విషయంలో కర్షకులను వంచించిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు రైతు భరోసా విషయం లోనూ మరోసారి మోసం చేసింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి మోసాలు మరోసారి బయటపడ్డాయి. ఎన్నికల సమయం లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాల్సిందే. గడచిన వానకాలం రైతుభరోసా ఇవ్వబోమంటే ఊరుకోం. సబ్ కమిటీ నివేదిక వచ్చాకే యాసంగి సాయం అందిస్తామంటే సహించబోం' అని బీఆర్ఎస్ అధికారిక ఎక్స్ అకౌంట్లో పోస్ట్ చేసింది.

## సరిహద్దుల వివాదంలో కీలక పురోగతి

సైనికులు మరణించారు. తాత్కాలికంగా బలగాలు వెనక్కి వెళ్లినప్పటికీ, రెండు పొరుగుదేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలోనే సరిహద్దు సమస్యల పరిష్కారానికి కొన్ని వారులుగా భారత్-చైనా మధ్య చర్చలు జరుగుతున్నాయి.

## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

## రేవంత్ ప్రభుత్వంపై ఎంపీ రఘునందన్ రావు ధ్వజం

ఉంటున్నారని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ముత్యాలమ్మ దేవాలయంపై దాడి చేసిన ఘటనలో అరెస్ట్ చేసిన హిందువులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ స్లీపర్స్ సెల్స్‌కు రాష్ట్రంలో ట్రైనింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. ఇది పోలీసులకు సమాజానికి మంచిది కాదని అన్నారు. రాజకీయ అవసరం కోసం దీనిని డైవర్ట్ చేయొద్దని అన్నారు. ప్రజలే పోలీసులపై దాడి చేసినట్లు పోలీసులు కొన్ని వీడియోలు విడుదల చేస్తున్నారని ఇది కరెక్ట్ కాదని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## జమిలి ఎన్నికలు కాదు.. మహిళలకు రక్షణ కల్పించాలి

రుణమాఫీ తరహాలో మహిళల మైక్రో ఫైనాన్స్ రుణాలు రద్దు చేసి ఆర్థిక పురోగతి కల్పించాలని కోరారు. కొత్తగూడెంలో మహిళా ర్యాలీ కొత్త వెలుగులకు మార్గం కావాలని బృందా కారత్ సూచించారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ ఇతర రుణ సంస్థల వేధింపులను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు న్యాయం సైతం అందటం లేదని, దోషులకు శిక్షలు నామమాత్రమేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై వివక్ష, రాజ్యాంగంపై దాడి, అధిక ధరలతో పెను భారమవుతోం దని చెప్పారు. జమిలీ ఎన్నికలు కాదు, జనాభాలో సగం మహిళలు, 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బృందా కారత్ కోరారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సర్వజ్ఞ విద్యార్థులు




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఈ నెల కొత్తగూడెంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన అండర్ 17 ఫుట్ బాల్ మరియు అండర్ 17 %డ% 14 టేబుల్ టెన్నిస్ సర్వజ్ఞ విద్యార్థులు పాల్గొని విజయకేతనం ఎగురవేశారు. అండర్ 17 ఫుట్ బాల్ లో బి. మహిధర్, ఆర్ పి. ధ్రువరాజ్, ఎ. మోక్షగ్న్య తనిస్ మరియు అండర్ 17 %డ% 14 టేబుల్ టెన్నిస్ లో ఆర్. చార్విక్, ఎస్ కె. ఫజ్జల్ సర్వజ్ఞ విద్యార్థులు పాల్గొని విజయం సాధించి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా బి. మహిధర్ అండర్ 17 ఫుట్ బాల్ తరపున నవంబర్ 2వ వారంలో జమ్మూ కాశ్మీర్ లో జరగబోయే క్రీడలలో పాల్గొనడానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్ వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ చదువుతో పాటు విద్యార్థులకు ఆటలలో శిక్షణ ఇస్తూ వారిలో దాగి వున్న ప్రతిభను వెలికి తీస్తూ వాళ్ల యొక్క మనో ధైర్యముతో పాటు ఏకాగ్రతకు, క్రమశిక్షణకు ఆటలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమా రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులందరినీ అభినందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు సర్వజ్ఞ ఎప్పుడు తోడుగ ఉంటుందని, అలానే వారు మున్ముందు మరెన్నో విజయాలు సాధించాలని తెలియజేస్తూ వారి సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

# బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లపు దుర్గారావు ఆదేశానుసారం సోమవారం రోజు తెలంగాణ రాష్ట్రంలో జీవో నెంబర్ 18 ద్వారా 10 అక్టోబర్ 2024 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపడుతున్న సందర్భంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ.. ఇదే సందర్భంలో బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు ఏ, బి, సి, డి, ఇ, లుగా ఉప వర్గీకరణ కోరుతూ విజ్ఞాపన పత్రం జిల్లా కలెక్టర్ కు అందించడం జరిగింది. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆదేశాలను అనుసరించి పైన విషయంలో తెలియజేసిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 18 ద్వారా వెనుకబడిన తరగతుల కులగణన చేపడుతున్న నేపథ్యంలో నేడు రాష్ట్రంలో 130 బీసీ కులాలలో 120 కులాలు రాజకీయ నిరాదరణకు గురైనవి ఈ మౌన కులాల గోషకు లెక్కగట్టి ఏ, బి, సి, డి, ఇ లుగా గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా చిన్న కులాలకు ప్రతినిత్యం కల్పించే విధంగా ఉప వర్గీకరణ చేసి రాజకీయ సామాజిక న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు కన్వీనర్ వన్నెం శంకర్ వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ బి శేఖర్ బీసీ ఫెడరేషన్ సీనియర్ నాయకులు జింకల కృష్ణయ్య ముదిరాజు చెన్నూరు శ్రీనివాసులు చారి ఏ రాజా వర్ధన్ గౌడ్ బి నాగరాజు ఆంజనేయులు బాలకృష్ణ శ్రీనివాసులు ఆంజనేయులు స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దిశ సమావేశానికి అధికారులు నివేదికలతో సిద్ధం కావాలి...

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** రేపు (మంగళవారం) జరగనున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి అధికారులు ఖచ్చితమైన నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో దిశ కమిటీ సమావేశం సన్నద్ధం పై కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు తమ శాఖ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. గత 5 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు, ఖర్చు పెట్టిన నిధులు, చెల్లింపులకు సంబంధించి నమోదుచేసిన మొత్తం, మిగులు నిధుల వివరాలు చూపాలన్నారు. సంక్షేమం, మౌళిక సదుపాయాల కల్పన, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, వైద్యం తదితర అంశాల వారిగా, కేంద్ర ప్రభుత్వ పథకాల వారిగా నివేదికలు పొందుపర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై, పథకాల మార్గదర్శకాలపై శాఖాధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. శాఖలలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, లక్ష్యం, సాధించిన ప్రగతి, సమస్యలు ఉంటే వివరాలు సుమర్పించాలన్నారు. కమిటీ అడిగిన ప్రతి ప్రశ్నకు అధికారులు స్పష్టంగా జవాబు ఇవ్వాలన్నారు. తమ తమ శాఖల్లో అమలవుతున్న పథకాలు, రాష్ట్ర పథకాల అమలులో కేంద్ర భాగస్వామ్యం, అమలవుతున్న కార్యక్రమాలను మరింత మెరుగ్గా లబ్దిదారులకు అందజేయడానికి చేపట్టాల్సిన చర్యలు తెలపాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధికి పూర్తి సహకారమందిస్తా

**- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
**- స్టేషన్ ప్రాంగణమంతా కలియతిరిగి నూతన నిర్మాణ పనుల పరిశీలన**
**- అదనపు పార్కింగ్ స్థలం కోసం కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ**
**- క్యాంటీన్ ఏర్పాటుకు అభయం**





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తానని, కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణ%శీ%లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్క లేటర్, ఎలివేటర్, ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని పరిశీలించారు. రెండు ప్లాట్ ఫాంలపై కలియతిరిగి వసతులు పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలు, లోటుపాట్లపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కొత్తగా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రయాణికుల, అధికారుల వాహనాల పార్కింగ్ సమస్య తెలుసుకున్న ఎంపీ స్పందిస్తూ.. స్టేషన్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేలా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు. అలాగే ప్రయాణికుల ప్రయివేట్ పార్కింగ్ కేంద్రాన్ని సందర్శించి.. టోకెన్ ధరలు తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధిక రుసుమును తగ్గించేలా రైల్వే జీఎంతో మాట్లాడుతానని తెలిపారు.

**స్టూడెంట్స్.. ఫెసిలిటీస్ కైసే హై**

రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫాం పై..పదుల సంఖ్యలో లగేజీల్తో ఎదురుచూస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పలకరించారు. తాము పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి వచ్చినట్లు వారంతా తెలిపారు. కైసే హెూ.. అచ్చే హెూ. యహాపర్ సహులతే కైసే హై( ఇక్కడ సౌకర్యాలు బావున్నాయా) అంటూ..ఆరా తీశారు.

**మానవత్వం చాటిన ఎంపీ..**

ఖమ్మం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫాం పై ఎంపీ రఘురా%శీ% రెడ్డి పరిశీలించి వస్తు%శీ%డగా అప్పటికే ప్రమాద వశాత్తు పట్టాలాపై పడిపోయిన మహిళా ప్రయాణికురాలిని ప్లాట్ ఫాం పైకి చేర్చగా.. ఎంపీ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జనగాం జిల్లా నవాబ్ పేటకు చెందిన నాగమణి అనే ఈమెకు ప్రాథమిక చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటె%శీ%డెంట్ తో ఫోన్లో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.. కా%శీ%గ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి. ముస్తఫా, నాయకులు మిక్కిలినేని నరేందర్, అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు వెలకట్టలేనివి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





సమాజ భద్రత కోసం ప్రాణాలను లెక్క చేయకుండా అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నరు.పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పోలీస్ సంస్కరణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య తిదిగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ అమరవీరుల స్థూపానికి పుష్పలతో శ్రద్ధాంజలి ఘ%శీ%టి చారు. అమరులైన పోలీసుల గౌరవర్థం మౌనం పాటించారు. అమరుల పోలీస్ కుటుంబ సభ్యులకు కలెక్టర్ ఎస్పీ సన్మానం చేసి జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాభి ప్రసంగిస్తూ ప్రజల భద్రత కోసం వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని ఆన్నారు. విధు లోఆసులు బాసిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.


# నేడు జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** ఎంపీ రామసహాయ%శీ% రఘురా%శీ% రెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9:30 గంటల నుంచి నగరంలోని గట్టయ సెంటర్ వద్ద గల క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని పరిశీలించి.. అందుబాటులో ఉన్న మెరుగైన వైద్యసేవలు, ఇంకా కావాల్సిన సౌకర్యాల కోసం వివరాలు తెలుసుకుంటారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ, ప్రయివేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నా%శీ% 3గంటలకు కలెక్టరేట్ లో జరిగే దిశా సమావేశానికి ఎంపీ రఘురాం రెడ్డి హాజరవుతారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# మామునూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి





**మామూనూరు,తెలంగాణ ముచ్చట్లు:** మామునూరు పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులతోపాటు పెండింగ్ ఫైల్స్, పలు దర్యాప్తులో ఉన్న కేసు వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్పెక్టర్ ఒంటేరు రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు.హో అనంతరం నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోఅమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి, డిసిపిలు షేక్, సలీమా, రవీందర్ తో పాటు అదనపు ఏ.సి.పిలు, ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

# అందరం కలిసి కొత్త గుడివాడను రూపొందిద్దాం

## - శానిటేషన్,త్రాగునీటి సమస్యలపై అధికారులు టాప్ ప్రయారిటీ ఇవ్వాలి:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము

**గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు :** ప్రజల భాగస్వామ్యంతో అధికారులు,ప్రజా ప్రతినిధులందరం కలిసి కొత్త గుడివాడని రూపొందించుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. గుడివాడ పట్టణంలోని ప్రజా సమస్యలపై పురపాలక సంఘ సమావేశ మందిరంలో అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. పట్టణంలో శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉండటాన్ని ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు.అధికారుల సమాధానంతో సంతృప్తి చెందని ఎమ్మెల్యే,సాకులు చెప్పవద్దని శానిటేషన్ మెరుగుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంశాల వారీగా శానిటేషన్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, పబ్లిక్ హెల్త్ అధికారులతో, ఆయా శాఖల్లో నెలకొని ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు పట్టణ సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడమే కోలమానంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అధికారులతో అన్నారు.బాధ్యతగా పనిచేసే అధికారులకు గుర్తింపు వచ్చేలా



ప్రోత్సహిస్తానని, గుడివాడ మార్పు కోసం,నేను చేసే కృషిలో అధికారులు భాగస్వామ్యులు కావాలని సమావేశంలో ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లుగా గుడివాడ పురపాల సంఘ అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, అస్తవ్యస్తంగా ఉన్న గుడివాడను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు.

# పోస్టల్ శాఖ ద్వారా విద్యార్థులకు దీనదయాళ్ స్పర్శయోజన స్కాలర్షిప్ పరీక్ష



**గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు :** భారత ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దీనదయాళ్ స్పర్శయోజన స్కాలర్షిప్ పరీక్ష" ఆదివారం నిర్వహించారు. స్థానిక గుడివాడ పట్టణంలోని రాజేంద్రనగర్,విద్యాలయ పబ్లిక్ స్కూల్ నందు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆదివారం పోస్టల్ ఇన్స్పెక్టర్ కె. సురేష్ కుమార్ ఆధ్వర్యం లో ఈ ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షలో పట్టణంలోని సుమారు 200 మంది వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా. జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ నందు జరిగే ప్రథమ స్థాయి, పరీక్షలో ఉత్తీర్ణులు అయినవారికి స్టాంప్స్ సేకరణ పై ద్వితీయ స్థాయి, ప్రాజెక్టు వర్క్ నిర్వహిస్తారని, అర్హత పొందిన విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి 6000 రూపాయలు భారత ప్రభుత్వం, పోస్టల్ శాఖ ద్వార "ప్రతిభ స్కాలర్ షిప్ లను ఇవ్వటం జరుగుతుందని గుడివాడ డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ చల్లా అప్పారావు తెలియజేశారు. ఈ పరీక్ష తమ స్కూల్ నందు నిర్వహించుటకు అనుమతి ఇచ్చిన విద్యాలయ స్కూల్ యాజమాన్యం,బొప్పన భాస్కరరావు మరియు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బాలాజీ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ యన్. శ్రీనివాసరావు, తపాలా శాఖ అధికారులు, ఉద్యోగులు, విద్యాలయ స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మీదకు గోవుల్ని రాకుండా చర్యలు తీసుకోవాలి



**గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు :** గుడివాడ పట్టణ మున్సిపల్ కమిషనర్ కు ఆర్.కె. పట్టణ వారియర్స్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గుడివాడ పట్నంలో ప్రధానమైన సమస్య గోవులు రోడ్ల మీదకు రావడంతో వాహనదారులు మరియు ప్రజలు ఇబ్బంది పడడంతో ఆ సమస్యను ఎన్నోసార్లు వినతి పత్రాలు ద్వారా పోరాటాల ద్వారా తెలియజేసిన ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని, ప్రభుత్వాలు మారుతున్నాయి అధికారులు మారుతున్నారు తప్పితే, గోవులు రోడ్ల మీదకు రాకుండా చర్యలు తీసుకోకపోవడం చాలా దౌర్భాగ్యం అని, దయచేసి గుడివాడ పట్టణ ప్రజల సమస్యని గుర్తించి యుద్ధ ప్రాతిపదికంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని గోవుల్ని రోడ్లమీద రాకుండా కట్టడి చేయాలని కోరారు, అదేవిధంగా గో యజమానులకు మా ఆర్కే వారియర్స్ తరపున రెండు చేతులుతో నమస్కరిస్తూ మిమ్మల్ని వేడుకుంటున్నము. దయచేసి మీ గోవులను రోడ్లమీద వదల వద్దని రోడ్లమీద వదిలివేయడంతో రోడ్డు పక్కన ఉన్న చెత్త చెదారం ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు తిని గోవులు అనారోగ్యం పాలవుతున్నాయని దయచేసి ఇలాంటి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సమస్యని చెప్పిన వెంటనే మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి రెండు రోజుల్లో ఈ సమస్యని తీరుస్తావని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.కె. వారియర్స్, మరియు భవిష్యత్తు భద్రత దళం సభ్యుడు మహమ్మద్ తాహిర్ భాష పాల్గొన్నారు.

# జిల్లాలోని పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటరుగా పేర్లను వచ్చే నవంబరు 6 వ తేదీ లోగా నమోదు చేసుకోవాలి



**మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలోని పట్టభద్రుల శాసనమం డలి ఎన్నికల ఓటరుగాపేర్లను వచ్చే నవంబరు 6 వ తేదీ లోగా నమోదు చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ పిలుపు నిచ్చారు.కృష్ణా గుంటూరు శాసనమండలి పట్టభద్రుల నియోజక వర్గానికి ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్లో ఓటర్లుగా పేరు నమోదు చేసుకొనుటకు మచిలీపట్నం ఆర్డిఓ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ప్రత్యేక కేంద్రాన్ని సందర్శించి ఓటర్లుగా పేర్లు ఎలా నమోదు చేసుకోవాలని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు స్వయంగా ఫాం నెంబర్ 18 లో పూర్తి వివరాలు భర్తీ చేసి ఓటరుగా నమోదు చేసుకొనుటకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయ న్నారు. ఇందుకోసం జిల్లాలో కొత్తగా ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పట్టభద్రులైన ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యం కోసం ప్రత్యేకంగా ఒక ఓటర్ల నమోదు కేంద్రాన్ని కలెక్టరేట్లో ఏర్పాటు చేశామన్నారు.. ఈ ఓటర్ నమోదు కార్యక్రమం వచ్చే నవంబర్ నెల 6 వ తేదీ వరకు నడుస్తుందన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవాలంటే దరఖాస్తు పత్రం ఫారం నెంబర్ 18 లో వివరాలు భర్తీ చేసి దానితో పాటు డిగ్రీ, డిప్లమో ధ్రువీకరణ పత్రం, ఆధార కార్డు ,ఓటర్ గుర్తింపు కార్డు ఫోటో స్టాట్ ప్రతులపై స్వయంగా సంతకం చేసి గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరణ పిదప పాస్పోర్ట్ ఫోటోతో సహా ఓటరు నమోదు కేంద్రాలైన అన్ని తహసిల్దార్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోల కార్యాలయాల్లో అందజేయ వచ్చన్నారు. ఈ అవకాశం జిల్లాలోని పట్టభద్రులై మూడు సంవత్సరాలు దాటిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జె ఎస్ కె భూపాలపల్లి, తెలంగాణ ముచ్చట్లు :ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 35 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదు లను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జియా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో సమస్య పరిష్కరించాలని వచ్చిన దరఖాస్తులు కొన్ని పరకాల మండలం పరకాల గ్రామానికి చెందిన మారేపల్లి సందీప్ కుమార్ తన తండ్రి మారేపల్లి రాజయ్య భూపాలపల్లి మండలంలోని జంగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ ఏ పిడి గా విధులు నిర్వహిస్తూ 2.12. 2022 న మరణించారని ముగ్గురు కుమారులలో పెద్దవాడినైనందున సందీప్ కుమార్ కు కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశామని కానీ తనకు పక్షవాతం రావడం వలన ఆరోగ్యం సహకరించక ఉద్యోగం చేయలేని పరిస్థితిలో ఉన్నానని కారుణ్య నియామకం క్రింద రణధీర్ కుమార్ కు ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తగు చర్యలు నిమిత్తం జడ్పీ సీఈవోకు ఎండార్స్మెంట్ చేశారు. చిన్నకోడేపాక గ్రామం, కొత్తపల్లి ఘోరీ మండలానికి చెందిన సాధు భాగ్య తన భర్త 2.11. 1997న నక్సలైట్లు పేల్చిన బాంబుదాడిలో అక్కడికక్కడే మరణించారని, అప్పటి ప్రభుత్వం తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసిందని తన కొడుకుకు 1999లో కార్యాలయ సబార్డినేట్ ఉద్యోగం ఇచ్చారని, తదుపరి 1998 నుంచి 2022 సంవత్సరం వరకు ఇచ్చిన పెన్షన్ నిలుపుదల చేసారని తిరిగి పెన్షన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓ కు ఎండార్స్మెంట్ చేశారు. భూపాలపల్లి జిల్లా జయశంకర్ కాలనీవాసులు భూపాలపల్లి జయశంకర్ కాలనీ సమీపంలో ఉన్నటువంటి పేరడైజ్ బార్ అండ్ రెస్టారెంట్ వలన కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం ప్రియులు మద్యం సేవించి వాహనాల శబ్దాలతో పాటు మూత్ర విసర్జన చేయడం, వ్యర్థాలు రోడ్డుపై వేయటం, మద్యం సీసాలు పగలగొడుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని బారు పక్కన ఉన్నటువంటి రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్లే క్రమంలో మహిళలు నడవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా గుంపులు ఉండి రోడ్డుపై మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాత్రి వేళల్లో అల్లరి చేస్తున్నారని, కావున పేరడైజ్ బార్ అండ్ రెస్టారెంట్ ను జయశంకర్ కాలనీ మెయిన్ రోడ్డు నుంచి తొలగించి వేరే ప్రాంతాలకు తరలించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆబ్కారీ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి గ్రామ స్థాయి పర్యటనా జీవితానికి ఎంతో ఉపయోగం

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్, తెలంగాణ ముచ్చట్లు : ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు జిల్లాలో గ్రామస్థాయి పర్యటన ఉద్యోగి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లాలో 08 రోజుల పర్యటకు విచ్చేసిన ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందంతో సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు మొదటి ఐదు రోజులు గ్రామస్థాయి పర్యటన చివరి మూడు రోజులు అర్బన్ ఏరియాలలో 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు పర్యటిస్తారన్నారు మెదక్ జిల్లాలోని మనోరాబాద్ మండలంలో కుచ్చారం, తూప్రాన్ మండలంలో మల్కాపూర్ గ్రామం, నర్సాపూర్ పరిధిలో అవెంచ గ్రామం, రామాయంపేట పరిధిలో డి ధర్మారం గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అవగాహన పెంపొందించుకోవడం గురించి జిల్లాకు రావడం జరిగిందని చెప్పారు.జిల్లాలో పాలన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూమెదక్ జిల్లాలో 21 మండలాలు కలవని నాలుగు మున్సిపాలిటీలు కలవని, విద్య వైద్యం, వ్యవసాయం, గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్, జిల్లా సంక్షేమ శాఖ ఈ శాఖల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారాఆరు గ్యారెంటీల పథకాలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయని ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, చెప్పారు జిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని చూడ చక్కని ప్రదేశాలు జిల్లాలో కలవని, 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న చర్చి మెదక్ ఖిలా, పోచారం అవయారణ్యం జింకల పునరుత్పత్తి కేంద్రంచర్చి , ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవాలయం భక్తులు పర్యాటకులు తాకిడితో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా రుణమాఫీ రైతులకు ఎంతో భరోసానిచ్చిందని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు తో పాటు ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పని దినాలు కల్పించి కూలీలకు వేతనం అందిస్తున్నామన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా ప్రతి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ఉంటారని గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాల అమలు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ద్వారా జిల్లాలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు జీవనం గడుపుతున్నారు అని వివరించారు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు, చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషమని అన్నారు.వివిధ రాష్ట్రాల నుండి మారుమూల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. ఈ ప్రాంతం విభిన్న వర్గాల ప్రజలతో మమేకమై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ శంకర్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ట్రైనింగ్ కొరకు వచ్చిన 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు

## -పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్



దుబ్బాక, తెలంగాణ ముచ్చట్లు : ఆకల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందావద్దని పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ అన్నారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన వరి ధాన్యంను ఈ అకాల వర్షం కారణంగా తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని దుబ్బాక పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాలువ నరేష్,మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి,డైరెక్టర్ బోయ యాదగిరి లు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా వరి ధాన్యం తడిసి పోవడం చాలా బాధాకరం అని రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని రైతులకు దిమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసరి శ్రీనివాస్, తాటిపల్లి బాల్ రెడ్డి తదితరులున్నారు

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

## -ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు : ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోహా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్హాలు కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికిహా ( 33 ) దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ లు తెలిపారు. ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దోడ్డె ఓదెలు సర్వే నెంబర్ 156 ఖాతా నెంబర్ 1001 లో 33 గుంటల వ్యవసాయ భూమి ప్రభుత్వం ద్వారా పొంది సాగు చేస్తున్నానని, ఇట్టి భూమిని 6 గుంటల మేర ఇతరులు ఆక్రమించారని సర్వేయర్ ద్వారా కొలతలు జరిపి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెలు మండల తహసిల్దార్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.శ్రీరాంపూర్ మండలానికి చెందిన వేనిశెట్టి రమేష్ రెవెన్యూ గ్రామ శివారు సర్వే నెంబర్ 167/ఏం/2 లోని తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల 8 గుంటల భూమి ఇతరులకు అమ్మకుండా ఇనుగాల రాములు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కావున తనను వేధింపుల నుంచి రక్షించే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు ఆదేశాలు ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తాసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం పొట్యాల గ్రామానికి చెందిన మల్లేష్ గత సంవత్సరం తన కూతురి వివాహం చేశానని, కళ్యాణ లక్ష్మి చెక్కు గురించి అంతర్గాం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను అడిగితే నాకు రాదని చెబుతున్నారని, తాను అన్ని విధాల కళ్యాణ లక్ష్మి చెక్కు పొందేందుకు అర్హుడనని, తనకు చెక్కు వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అన్నారు.

# శంకుస్థాపన చేసిన 1026 పనులను జనవరి 15లోగా పూర్తి చేయండి

నంద్యాలతెలంగాణ ముచ్చట్లు : పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 పనులను వచ్చే ఏడాది జనవరి 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు, పల్లె పండగ– పంచాయతీ వారోత్సవాలు, స్వీప్, ఈ ఆఫీస్, రెవెన్యూ సదస్సులు, 200వందల రోజుల కార్యచరణ ప్రణాళిక, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ, స్పెషల్ డిప్యూటీ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా సీసీ రోడ్లు, బీటి రోడ్లు, డ్రైన్లకు సంబంధించి 1026 పనులకు శంకుస్థాపన చేశామని వచ్చే ఏడాది జనవరి 15లోగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో మాట ఇచ్చామని ఈ మేరకు పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి 368 మంది వెండర్స్ రిజిస్ట్రేషన్ పూర్తయిందని మిగిలిన వెండర్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని షెడ్యూల్ ప్రకారం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని మండల తాసిల్దార్లను, ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా చదవాలన్నారు. వెబ్ ల్యాండ్ ప్రకారం కాకుండా సాగులో ఉన్న వ్యక్తుల పేర్లు మాత్రమే ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 122 కార్యాలయాలు ఉన్నాయని కార్యాలయపు దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలని వచ్చిన ఫైలన్నింటిని ఒకటి, రెండు రోజులలో క్లియర్ చేస్తున్నప్పటికి ఈ ఆఫీస్ ద్వారా పంపడానికి ఇబ్బంది ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. తానూ ఆమోదం తెలిపిన ఫైళ్ళకు సంబంధించి ప్రొసీడింగ్ ఉత్తర్వులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఉత్తర్వులు జారీ చేయడం ఆలస్యం అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సౌలభ్యం కొరకు ట్యూబ్ లైట్లు, కలెక్టర్ ఆదేశించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

## -ప్రజారక్షణ కొరకు నిరంతరం కృషి చేస్తున్న పోలీసులు
## -అమరులైన పోలీస్ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ఎప్పుడూ అండగా ఉంటుంది
## -జిల్లా కలెక్టర్ మను చౌదరి
## -పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పెరేడ్ గ్రౌండ్లో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఐఏఎస్. ముఖ్యఅతిథిగా పాల్గొని పోలీస్ గౌరవవందనం స్వీకరించి. తదనంతరం, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అడిషనల్ డీసీపీలు ఎస్ మల్లారెడ్డి, రామ్ చందర్రావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, జిల్లా పోలీసు అధికారులు, మరియు అమరుల పోలీస్ కుటుంబ సభ్యులతో మరియు అధికారులు సిబ్బంది కలిసి పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్ ఆర్ఎస్ఐలు సాయిప్రసాద్ బాలకృష్ణ ఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది.






# అన్నం పెట్టే రైతన్నకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయదు

## -ప్రజాపాలనలో రైతులకే మొదటి ప్రాధాన్యత
## -కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ నాయకులు అందే రాజిరెడ్డి



దుబ్బాక, తెలంగాణ ముచ్చట్లు : ప్రజా పాలనలో రైతు సంక్షేమం అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతనిస్తూందని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి బీఅర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ నాయకులు అందే రాజిరెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక లో విలేకరులతో మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయదని రైతును రాజుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని రైతు బరోసా పై ప్రజల్లో అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. రైతు సంక్షేమ పథకాలు అవినీతికి తావులేకుండా పారదర్శకంగా చేరవేయడానికి తొందర్లోనే రైతు బరోసా పై స్పష్టమైన నిర్ణయం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీని 56 రోజుల్లో పూర్తి చేసి 11 వేల మందికి టీచర్ పోస్టులను ఇచ్చి రికార్డు సృష్టించిందని తెలిపారు ప్రజల ఆకాంక్ష మేరకు పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

## - కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్



దుబ్బాక, తెలంగాణ ముచ్చట్లు : సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ అన్నారు. సోమవారం దుబ్బాకలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ప్రోత్సహించేలా రాజకీయ న్యాయం చేయడానికి చేపట్టిన బిసి కుల గణన ఆర్థిక సర్వే హర్షనీయమన్నారు. ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు . బీసీ కుల గణన తర్వాత జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలి

## -ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి
## -ప్రజావాణిలో 79 దరఖాస్తులు స్వీకరణలి
## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్, తెలంగాణ ముచ్చట్లు : ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అన్ని శాఖల జిల్లా అధికారులనుఆదేశించారు

సోమ వారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 79 దరఖాస్తులు స్వీకరించారు. భూ సమస్యలు -38, పింఛన్లు -02, ఎంప్లాయిమెంట్ -05, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-11, రుణమాఫీ-02 ఇతర సమస్యలు- 21 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదు లను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం:ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





ప్రకాశం జిల్లా,తెలంగాణ ముచ్చట్లు : విధినిర్వహణలో, అసాంఘిక శక్తుల చేతిలో అసువులు బాసిన పోలీసు సిబ్బంది సంక్షేమ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ గారు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎస్పీ ప్రతి ఒక పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలు, కుటుంబ స్థితి గతులు, బాగోగులు, ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), గురించి ఎస్పీ స్వయంగా అడిగితెలుసుకున్నారు. అలాగే మరణించిన పోలీస్ పిల్లల చదువులు మరియు ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు త్వరితగతిన అందేలా చూస్తామని, వారి పెండింగ్ ఫైల్స్ గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబందిత డిపిఓ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనందరం ఒక పోలీసు కుటుంబమని, మీకు ఎల్లవేళల ప్రకాశం పోలీసులు బాసటగా ఉంటారని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరుపున రావలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల, తెలంగాణ ముచ్చట్లు : ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించ బోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరిం చారు. అక్టోబర్ 21న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూ లల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకుని, వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేసినారు. వారి సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన అర్జీలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భువివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 39 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను విన్నవించుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు.

# సినిమా న్యూస్



# ‘మంత్రగత్తె కంగన’కు సమంత మద్దతు



జాతీయ ఉత్తమ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ తన సాహసోపేతమైన, చమత్కారమైన సంభాషణలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. వివాదాలు ఉన్నా మాట తీరుతో మంత్రముగ్ధం చేయడం కంగనకు అలవాటు. తాజాగా కంగనా మంత్రగత్తె(విచ్)ల గురించి సుదీర్ఘ వ్యాసం రాసింది. అయితే ఈ పోస్ట్ కి టాలీవుడ్ క్వీన్ సమంతా రూత్ ప్రభు తన మద్దతును ఇచ్చింది. %-%మంత్రగత్తెలకు భయపడవద్దు.. వారిని కాల్చిన వారికి భయపడండి%--% అని ఒక వైరల్ %॰% పోస్ట్ కు ప్రత్యుత్తరం ఇస్తూ కంగనా ఇలా రాసింది. %--%మంత్రగత్తెలు తమ ఉన్నత స్వభావానికి, అంతర్ దృష్టికి ప్రసిద్ధి. వారు స్వేచ్ఛా స్ఫూర్తితో అనుసంధానించబడిన మహిళలు. లొంగని సంకల్ప శక్తి .. హద్దులను ఛేదించాలనే అనియంత్రిత కోరికతో ఉన్నవారు. రహస్యంగా భయపడే పంజరంలో ఉన్నవారిని శపించబడిన వారిని బెదిరించే విచ్. ప్రతిభావంతులైన వ్యక్తులకు కొన్ని దుష్ట శక్తులు ఉన్నాయని వారిని బూడిద చేయాలని విశ్వసిస్తారు. దుఃఖం చాలా రూపాల్లో ఉంది. అసూయ అనేది అన్నింటికంటే దయనీయమైనది. మీరు అసూయపడాలని లేదా ప్రేరణ పొందాలని ఏదో ఒకటి ఎంచుకోవచ్చు.. కానీ తెలివిగా ఎంపిక చేసుకోండి.. ప్రేరణ పొందాలని ఎంచుకునే వారు తదుపరి ఎంపికల్లో విజయం సాధిస్తారు. పంజరాన్ని విచ్ఛిన్నం చేసి విముక్తి పొందండి%--% అని కంగన నోట్ రాసింది. ఈ నోట్ లో తాను ఒక మంత్రగత్తె అని అంగీకరించడమే గాక, స్వేచ్ఛా జీవిని అని ప్రకటించింది కంగన. అయితే దీనికి సమంత రూత్ ప్రభు తన అంగీకారాన్ని మద్ధతును ప్రకటించింది. కంగన పోస్ట్ స్క్రీన్ షాట్‌ను పోస్ట్ చేసి, ఈ నోట్‌తో ఏకీభవిస్తున్నట్లు సమంత %-%వర్డ్%-% అనే పదాన్ని జోడించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కంగన ఇటీవల కొన్ని వరుస ఫ్లాపుల్లో నటించింది. ఆస్తులను తనఖా పెట్టి ఎమర్జెన్సీ లాంటి వివాదాస్పద చిత్రన్ని తెరకెక్కించింది. సెన్సార్ ముంగిట చిక్కులను ఎదుర్కొంది ఈ చిత్రం. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కంగనా రనౌత్ నటించిన ఎమర్జెన్సీ ఎట్టకేలకు థియేటర్లలోకి వస్తుంది. వాస్తవానికి సెప్టెంబర్ 6న విడుదల కావాల్సిన ఈ పొలిటికల్ డ్రామా సెన్సార్ సర్టిఫికేట్ ఆలస్యం కావడంతో వాయిదా పడింది. ఇప్పుడు మేకర్స్ కొత్త తేదీని ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా ఎమర్జెన్సీ విడుదలకు అన్ని ఇబ్బందులు క్లియర్ అయ్యాయని కంగనా అధికారిక ప్రకటనలో ప్రకటించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో మా సినిమా ఎమర్జెన్సీకి సర్టిఫికేట్ అందుకున్నాము. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాము అని తెలిపారు.

# ‘కేసీఆర్’ సరసన ఫేమస్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కుమార్తె!




క్యారెక్టర్ ఆర్టిస్ట్ సత్యకృష్ణన్ పరిచయం అసవరం లేని పేరు. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు దక్కించు కుంది. దాదాపు 60కి పైగా చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆనంద్ బొమ్మరిల్లు, సామాన్యుడు, రెడీ, దూకుడు,బాద్ షా, గోవిందుడు అందరివాడేలే, ఆడవాళ్లు మీకు జోహర్లు, మెంటల్ కృష్ణ ఇలా ఎన్నో సినిమాల్లో నటించింది. ఇటీవలే ఓటీటీలో సూపర్ సక్సెస్ అయిన సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లోనూ నటించింది. ముఖ్యంగా ఆమె వాయిస్ లో ఉన్న బేస్ కి ఫాలోయింగ్ మామూలుగా లేదు. చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. అయితే ఇప్పుడామెకు నటిగా అవకాశాలు తగ్గాయి. మునుపటిలా సినిమాలు చేయడం లేదు. సోషల్ మీడియాలోనూ పెద్దగా యాక్టివ్ గా ఉండదు. ఈ నేపథ్యంలో సత్యకృష్ణన్ ఆమె కుమార్తెని రంగంలోకి దించుతుంది. ఆమె పేరు అనన్య కృష్ణన్. అయితే ఇప్పటికే నటిగా తెరంగేట్రం చేసింది. గ్యాంగ్ స్టర్ గంగరాజు, ఊ అంటావా మావ ఊహు అంటావా మావ అనే సినిమాలో కనిపించింది. కానీ హీరోయిన్ గా మాత్రం చేయలేదు. తాజాగా హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తుంది. జబర్దస్థ్ కమెడియన్ రాకేష్ హీరోగా నటిస్తోన్న కేసీఆర్ చిత్రంలో అనన్యా హీరోయిన్ గా చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మామ్ హీరోయిన్ కాలేనప్పటికీ కుమార్తెను మాత్రం హీరోయిన్ ని చేస్తోంది. తల్లిదండ్రులు సాధించలేని లక్ష్యాలను పిల్లల రూపంలో చేధించే దిశగా మంచి గైడెన్స్ ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం అన్నది ఎంతో గొప్ప విషయం. ఆ రకంగా అనన్య కృష్ణన్ కి మంచి బ్యాకప్ దొరికింది. మరి ఈ సినిమా ద్వారా అనన్య ఎంత వరకూ రాణిస్తుందో చూడాలి. సోషల్ మీడియాలో అనన్యకు మంచి ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం అనన్యకు సంబంధించిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. మామ్ క్రేజ్ కూడా కుమార్తెకు కలిసొస్తుంది. సత్యకృష్ణన్ కుమార్తె అని అంతా ముచ్చటించుకుంటున్నారు.

# డార్లింగ్ ఫ్యాన్స్ గెట్ రెడీ.. రాజా సాబ్ వచ్చేస్తున్నాడు!



అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్ డే కానుకగా, ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ ‘ది రాజా సాబ్’ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేయాలని టీమ్ నిర్ణయించుకున్నారు. ఈ రోజు సోమవారం సాయంత్రం 4:05 గంటలకు దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రాబోతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా “మాన్‌స్టర్.. డార్లింగ్ మ్యాసివ్ గా కనిపిస్తున్నాడు” అని మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.థమన్ పేర్కొన్నారు. ‘మొత్తం షేక్ షేక్ అని కవి భావం’ అని చిత్ర బృందం అంటూ ఫ్యాన్స్ లో అంచనాలను రెట్టింపు చేసింది. ఇక ఈ పోస్టర్లో గళ్ళ కోటు, టీ షర్ట్, నల్ల ఫ్యాంటు ధరించి ప్రభాస్ స్టైలిష్ గా కనిపించనున్నారని సమాచారం. ప్రభాస్ తన కెరీర్ లోనే తొలిసారిగా చేస్తున్న రొమాంటిక్ హారర్ కామెడీ ‘ది రాజా సాబ్’. ఇది కింగ్ సైజ్ ఎంటర్టైన్మెంట్ ను అందిస్తుందని మేకర్స్ చెబుతూ వస్తున్నారు. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ హీరోయిన్లు నటిస్తున్నారు. బాలీవుడ్ సీనియర్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, యోగిబాబు, జిషు షేన్ గుప్తా, మురలీ శర్మ, రాజీవ్ కనకాల తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. ‘ది రాజా సాబ్’ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం సమకూరుస్తున్న ఈ సినిమాకి కార్తీక్ పళని సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. 2025 ఏప్రిల్ 10న పాన్ ఇండియా వైడ్ గా తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

# చైతూ శోభిత పెళ్లి పనులు షురూ



అక్కినేని వారి ఇంట పెళ్లి సందడి మొదలైంది. నాగ చైతన్యకి ఇటీవలే హీరోయిన్ శోభితా ధూళిపాళతో వివాహ నిశ్చితార్థం అయింది. అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు తెలుగు సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు చాలా మంది ఎప్పుడు వీరి పెళ్లి జరగబోతుంది అంటూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పెళ్లి తేది విషయంలో గత కొన్ని రోజులుగా ఉన్న సస్పెన్స్‌కి తెర దించుతూ పెళ్లి ఏర్పాట్లు మొదలు అయ్యాయి. శోబితా ధూళిపాళ ఇంట పెళ్లి ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. వైభవంగా శోభితా ఇంట వేడుక జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాగ చైతన్య, శోభిత సుదీర్ఘ కాలంగా ప్రేమలో ఉన్న విషయం తెల్సిందే. వీరిద్దరి పెళ్లికి ఇరు కుటుంబాల నుంచి పెద్దల అంగీకారం లభించడంతో ఆగస్టులో వివాహ నిశ్చితార్థం జరిగింది. వివాహం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. పెళ్లికి సినీ ప్రముఖులతో పాటు అక్కినేని, దగ్గుబాటి ఫ్యామిలీకి సన్నిహితంగా ఉండే ఇండస్ట్రీ వర్గాల వారు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. నిశ్చితార్థం చాలా సింపుల్‌గా జరిగినా వివాహం మాత్రం వైభవంగా జరగబోతుందని సమాచారం అందుతోంది. అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు జరుగుతున్నాయని శోభిత ఫ్యామిలీ నుంచి వచ్చిన ఈ స్టిల్స్ చూస్తే అర్థం అవుతోంది. తాజాగా జరిగిన ఒక కార్యక్రమంలో శోభిత సాంప్రదాయబద్ధమైన చీర కట్టులో కనిపించి నెటిజన్స్ దృష్టిని ఆకర్షించింది. రెండు రోజుల ముందు చైతూతో కలిసి మోడ్రన్ డ్రెస్‌లో కనిపించి విమర్శలు ఎదుర్కొన్న శోభిత తక్కువ సమయంలోనే ఇలా చీర కట్టులో కనిపించి మెప్పించిందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి శోభిత పెళ్లి ఏర్పాట్లకు సంబంధించిన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అతి త్వరలోనే వీరి వివాహ వేడుక జరుగబోతుందని క్లారిటీ వచ్చింది. ఇద్దరు కలిసి ఈ మధ్య కాలంలో షాపింగ్స్ తో పాటు, పార్టీలకు హాజరు అవుతూ లైఫ్ ని ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు షేర్ అవుతూనే ఉన్నాయి.నాగ చైతన్య సినిమాల విషయానికి వస్తే తండేల్ సినిమాలో ప్రస్తుతం నటిస్తున్నాడు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in